క్లుప్తంగా

రాష్ట్రస్థాయి క్రీడా సాంస్కృతికోత్సవాలు వాయిదా

మోత్కూరు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మోత్కూరులో ఈ నెల 8, 9, 10 తేదీల్లో జరగాల్సిన రాష్ట్రస్థాయి క్రీడా సాంస్కృతికోత్సవాలు వాయిదా వేసినట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోత్కూరు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్న ఉద్దేశంతో రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు నిర్వహించతలపెట్టినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్‌ను అందరూ గౌరవించాలని, తుదపరి తేదీలను కోడ్ ముగిసిన తరువాత ప్రకటిస్తామన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా శివ, రాజు

భువనగిరి : భూదాన్‌పోచంపల్లిలో ఈ నెల 1వ దీతేదీ వరకు జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఐదవ మహా సభల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా చింతల శివ, లావుడియా రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



పూజలు చేస్తున్న విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మాసాయిపేట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, దుంబాల వెంకట్ రెడ్డి, శిఖ ఉపేందర్, ఎండీ యాకుబ్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మల్లారెడ్డి గూడెంలో ఉపాధిహామీ పథకం నిధులు రూ.10లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కరెంటోతు కరెంటోత్ శ్రీనివాస్, భాలకృష్ణ, నోముల మాధవరెడ్డి, ఏపూరి సతీష్, పానుగోతు బాలునాయక్, మారయ్య, ఐలయ్య,సాయిల్, స్వామి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

భువనగిరి : పట్టణ కేంద్రంలోని నిరుపేదలకు ఆదివారం ఇండియన్ రెక్టర్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పట్టణ శాఖ అధ్యక్షుడు వెల్లంకి పురుషోత్తంరెడ్డి , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు చంద్రశేఖర్, భాస్కర్‌రెడ్డి, నర్సింగ్ రావు, మల్లి, సుజావుద్దీన్ పాల్గొన్నారు.

గోదావరి జలాలు అందించాలి

రాజాపేట : మండలంలోని గొలుసుకట్టు చెరువులకు గోదావరి జలాలతో నింపి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని జల సాధన సమితి అధ్యక్షుడు జశ్వంత్ అన్నారు. ఆదివారం జల సాధన సమితి ఆధ్వర్యంలో రాజాపేట కొత్తచెరువు ను పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల రమేష్, సట్టు తిరుమలేష్, నాయకులు భాస్కర్ గౌడ్, వీరేషం, సాధనబోయిన శంకర్, అంకతి నర్సయ్య, జనార్దన్, రాజేశ్వర్, కిష్టయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.

బడ్జెట్‌లో చేనేత రంగానికి మొండి చేయి

మోత్కూరు : బడ్జెట్‌లో చేనేత రంగానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025–26 బడ్జెట్ కేటాయింపులో కేంద్ర ఆర్థిక మంత్రి చేనేతకు మొండి చేయి చూపిందన్నారు. టెక్స్‌టైల్స్, చేనేతకు కలిపి మొత్తం రూ.5,272కోట్లు ప్రతిపాదించిన కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్స్ రంగానికి పెద్ద పీట వేసి అందులో చేనేత రంగానికి కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించి చేనేత పరిశ్రమ సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు జెల్ల నాందేవ్, చింతకింది సోమరాజ్, జెల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలి

భువనగిరి : నల్లగొండ– ఖమ్మం– వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో ఉపాధ్యాయ సంఘాల సంయుక్త సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే నర్సిరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఉపాధ్యాయ, విద్యారంగ అంశాలపై అవగాహన ఉన్న నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్ సతీష్‌కుమార్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, నాయకులు వెంకట్‌రెడ్డి,మిర్యాల దామోదర్, ముత్యాలు, బుచ్చిరెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల

- విరిగిపోయిన తలుపులు, కిటికీలు
- స్లాబు పెచ్చులూడి పడుతున్న వైనం
- నూతన భవనం నిర్మించి, వసతులు కల్పించాలని వినతి



శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాల

బొమ్మలరామారం : మండలంలో సుమారు 50ఏళ్ల క్రితం నిర్మించిన పశు వైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. భవనం స్లాబు పూర్తిగా దెబ్బతినడంతో పెచ్చులు ఊడిపడుతూ ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. తలుపులు, కిటికీలు ధ్వంసమయ్యాయి. శిథిలావస్థలకు చేరిన భవనాలకు కనీస మరమ్మతులు చేయకపోవడంతో భవనంలో విధులు నిర్వహించాలంటేనే ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు.

ఇరుకు గదుల్లోనే.

ప్రస్తుతం ఉన్న పశువైద్యశాల భవనంలో రెండు గదులు మాత్రమే ఉన్నాయి. ఇరుకు గదుల్లోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది. తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన రైతులు స్థలం లేకపోవడంతో నిలబడాల్సి వస్తోంది. వైద్యశాలకు సంబంధించిన మందులు నిల్వ చేయడానికి సైతం సరిపడా స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో భవనంలో వర్షం నీరు చేరి మందులు, సబ్సిడీ విత్తనాలు పాడైపోతున్నాయి. పశువైద్యశాల పరిస్థితిని రైతులు పలుమార్లు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పశువైద్యశాలకు నూతన భవనం నిర్మించి, వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు



మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన పశువైద్యశాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. శిథిలావస్థకు చేరిన భవనం ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారులు, ప్రజా ప్రజా ప్రతినిధులు స్పందించి మండలం కేంద్రంలో అన్ని సౌకర్యాలతో కూడిన నూతన భవనం నిర్మించి పశువైద్యశాలకు ఆ భవనం కేటాయించాలని కోరుతున్నాం.

– దాసరి జంగా రెడ్డి, హాజీపూర్

భయం భయంగా ఉంది



శిథిలావస్థకు చేరిన భవనంలో నిత్యం స్లాబ్ పెచ్చులూడి పడుతోంది. నెర్రెలు బారిన గోడలు కూలుతున్నాయి. కిటికీలు, తలుపుల ధ్వంసమయ్యాయి. ఎప్పుడు కూలుతుందో తెలియక భవనంలో విధులు నిర్వహించాలంటే భయం భయంగా ఉంది. భవనంలోకి ఎలుకలు, పంది కొక్కులు, పాములు సంచరిస్తున్నాయి. వర్షాకాలంలో భవనం కురుస్తుండడంతో మందులు సైతం పాడైపోతున్నాయి.

– సునీత మండల పశు వైద్యాధికారి

వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం



కంటి పరీక్షలు చేయించుకుంటున్న వృద్ధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కుంభం ఫౌండేషన్, ఫీనిక్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శంకర కంటి ఆస్పత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వైద్య శిబిరంలో 900 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కుంభం ఫౌండేషన్ అధినేత్రి కీర్తి రెడ్డి, ఫీనిక్స్ ఫౌండేషన్ అధినేత అవినాష్, కుంభం శ్రీరామ్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి,తుమ్మల యుగంధర్ రెడ్డి, సత్తిరెడ్డి, సహదేవ, కిష్టయ్య, సాయి, ప్రవీణ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట : రామన్నపేట పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశాలీ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని, పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి జెల్లెల పెంటయ్య, కందుల హన్మంత్, బాలరాజు, లెనిన్, గాదె నరేందర్, గొరిగె సోములు, సత్యనారాయణ, సత్యం, రమేష్, వెంకటేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

భువనగిరి : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని న్యాయవాది సామ రాజేందర్‌రెడ్డి అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ, జిల్లా కన్వీనర్ జూపల్లి దీపిక, నగర కార్యదర్శి నితిన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరవింద్, హర్షవర్ధన్, అబి, సాయి పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజాపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

రాజాపేట : మండలంలోని పారుపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2006 –07 బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు శిరీష, హరి శంకర్, ప్రకాష్, విద్యారాణి, గౌసుద్దీన్, కమలాకర్, శ్రీనివాస్, రామచందర్, రామ్‌రెడ్డి, సుదర్శన్, మహి పాల్, సిద్ధులు, చంద్రమౌళి, సహనా బేగం, పూర్వ విద్యార్థులు మోతుపల్లి నవీన్ కుమార్, మోటె రాజు, కాలే మహేష్, సిద్ధి రాజు, చరణ్, భూపతి బాలరాజు, మంగ, బాలమణి, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



మోటకొండూర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మోటకొండూర్: మండలంలోని అమ్మనబోలు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి 2006–07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో వామపక్షాలు కలిసి పనిచేస్తాయి



జహంగీర్‌ను సన్మానిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

భువనగిరి : భవిష్యత్‌లో వామపక్ష పార్టీలు జిల్లాలో కలిసి పనిచేస్తాయని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గదర్శి సభ్యుడిగా ఎన్నికైన ఎండీ జహంగీర్‌ను ఆదివారం భువనగిరిలోని పార్టీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా గోద శ్రీరాములు మాట్లాడుతూ.. జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కలిసి పనిచేస్తామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలిచేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, ఏశాల అశోక్, కల్లూరి మల్లేశం ,దాసరి పాండు, ఇక్బాల్, వెంకటేష్, అంజయ్య, రాజు, భాగ్య, ముత్యాలు, రాంబాబు పాల్గొన్నారు.

లక్ష డప్పులు - వేల గొంతుకలు జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : ఈ నెల 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న లక్ష డప్పులు – వేల గొంతుకల మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మహా ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల కార్యకర్తలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కూరెళ్ల శ్రీరాములు, మున్సిపల్ అధ్యక్షుడు గజ్జెల్లి వినోద్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పల్లె భిక్షం, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, నాయకులు కందుకూరి ప్రకాష్, బందెల రవి, వడ్డేపల్లి జగన్, సిరిపురం నర్సింహ, వస్తుప్పల రాజు, ప్రకాష్, సాయికుమార్, నరేష్, మచ్చగిరి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోత్నక్ రోజాకు పలువురి నివాళి



నివాళులర్పిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, నాయకులు

భువనగిరి : పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ సతీమణి పోత్నక్ రోజా దశదిన కర్మను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిలు హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ప్రభుత్వ వీప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, రాష్ట్ర సీఎం పీఆర్‌వో బోరెడ్డి అయోధ్య రెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు రాపాలు జయ ప్రకాష్, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్‌చిస్తీ, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్, బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీ నాయకులు, సీపీఐ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన చిప్పలపల్లి రాములమ్మ కుటుంబానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు కందిమల్ల గోపాల్‌రెడ్డి ఆదివారం రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయనవెంట చిరంజీవి, ఉపేందర్, కుమార్, విష్ణు, కృష్ణ, నర్సింహ, శివ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెపహాడ్‌లో కాంగ్రెస్ నాయకుడు జీడి ఎలందర్ కుమారుడు జీడి నవీన్ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం స్థానిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎగ్గిరి యాదగిరి, మాజీ సర్పంచ్ సుబ్బురు వెంకటేశ్వర్లు, ఎండీ యూసుఫ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఆదివారం మాల మహానాడు మండల కమిటీని నియోజకవర్గం కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య సమక్షంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఈసం సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కట్టగాలిబ్, ఉపాధ్యక్షులుగా ఈద శంకరయ్య, మహేశ్వరం స్వామి, గుండమల్ల మల్లేష్, ఈసం యాదయ్య, రమేష్, మంచాల ఐలయ్య, సహాయ కార్యదర్శిగా కురిమిద్దే గోపాల్, మంచాల రాములు, గుండమల్ల కృష్ణ, కోశాధికారిగా మంచాల నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేశ్వరం విష్ణుశ్వర్, ఈసం సత్యనారాయణ, సరిపెల్లి సత్యనారాయణ, గుండమల్ల బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా యాదయ్య, మల్లేష్, వెంకటేష్, సైదులు, జంగయ్య, యాదయ్య, శ్రీను, లింగస్వామిలను ఎన్నుకున్నారు.

లారీ, డీసీఎం అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు : మోత్కూరు, ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల లారీ, డీసీఎం ఓనర్స్ అసోసియేషన్ సమావేశాన్ని ఆదివారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం.డీ.పక్కీర్‌అహ్మద్, ఎం.డీ.మునీరోద్దిన్, నూతన అధ్యక్షులుగా సోమనరేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా ఎం.డీ.ఖలీల్, కోశాధికారిగా ఎస్.కె.సలామ్, ఉపాధ్యక్షులుగా టి.అయిలయ్య, ఎం.డీ.జానిపాషా, ఎం.డీ.ఖయ్యూం, ఎం.డీ ఖదీర్, గౌరవ సలహాదారులుగా డి.నాగరాజు, ఎం.డీ.అబ్బాస్, సహాయ కార్యదర్శులుగా హెచ్.శ్రీనివాసాచారి, ఎం.మహేష్‌లను ఎన్నుకున్నారు.

సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నియోజక వర్గ అధ్యక్షుడిగా నరేష్

ఆత్మకూరు(ఎం): సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెపహడ్ గ్రామానికి చెందిన బత్తిని నరేష్‌ను నియమిస్తూ ఆదివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కప్పల రవికుమార్ గౌడ్ నియామక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేశం పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

రాజాపేట : ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యపై సోషల్ మీడియాల్లో అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటి డైరెక్టర్లు సిలివేరు బాలరాజు గౌడ్, విఠల్ నాయక్, రాంజీ నాయక్, రావుల హ రిబాబు, కొక్కండ సిద్దులు, బక్కయ్య పాల్గొన్నారు.

భాస్కరాచార్యులుకు నివాళి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నల్లంథీఘల్ భాస్కరాచార్యులు (48) ఆదివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, మాజీ కౌన్సిలర్ ఆవుల మమత సాయి, యాదగిరిగుట్ట ఆలయ డీఈవో దోర్బాల భాస్కర్‌శర్మ, ఆలయ ప్రధానార్చకులు నల్లంథీఘల్ లక్ష్మీనరసింహచార్యులు, జర్నలిస్టులు రవికుమార్, రాయగిరి పాండు, తండా జహంగీర్, చెడిదూపు బాలరాజు, బబ్బూరి గిరి, పేరబోయిన నర్సింహ, కళ్లెం సంపత్, గొట్టిపర్తి ఉపేందర్, గోర్ల నవీన్ ఉన్నారు.

కుంటోళ్ల భారతమ్మకు..

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన మాజీ భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంటోళ్ల మహేశ్ తల్లి కుంటోళ్ల భారతమ్మ సంతాపసభను ఆదివారం నిర్వహించారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, కోట మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి భారతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నోముల ఉపేందర్‌రెడ్డి, కిరణ్, సీత శ్రవన్, సుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఎం నిరసనలు



భువనగిరి : నల్లబ్యానర్ పట్టుకుని నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు



భూదాన్‌పోచంపల్లి : కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు



చౌటుప్పల్ : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి : కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ పట్టణ కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీజహంగీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేషన్ బడ్జెట్‌గా ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన రూ. 47వేల కోట్లు విలువ చేసే వాటాలను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని కేంద్రం నిర్ణయించడం దారుణమన్నారు. బీజేపీ రాష్ట్రాలకు ఒక రకంగా బీజేపేతర రాష్ట్రాలకు ఒక రకంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, మాయ కృష్ణ, దయ్యాల నర్సింహ, చంద్రారెడ్డి, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల, పట్టణ అధ్యక్షులు కోట రాంచంద్రారెడ్డి, దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, పానమోని కృష్ణ, అలీ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, ఎండీ.ఖయ్యూం, బావండ్లపల్లి స్వామి, యాదయ్య, ఎర్ర ఊషయ్య, తొర్పునూరి మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ పత్రులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకటరెడ్డి, మెరుగు వెంకటేశం, గర్దాసు నరసింహ, బూడిద మణెమ్మ, కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, దొడ్డి యాదగిరి, వెంకటేశం, పోలేపల్లి స్వామి, బూడిద సైదులు పాల్గొన్నారు.

గుండాల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు , పోతరబోయిన అంజయ్య, ఎండీ.ఖలీల్, బాలయ్య, పెద్ద స్వామి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. ఆదివారం సీపీఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్‌లో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, బల్గూరి అంజయ్య, హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు, సోములు, గాదె నరేందర్, లెనిన్,సత్యం, లక్ష్మణ్, రాములు, వెంకటేశం, అశోక్, దోమలపల్లి నర్సింహ పాల్గొన్నారు.

వైభవంగా మార్కండేశ్వరస్వామి ధ్వజారోహణం



ధ్వజారోహణంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్తలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ధ్వజారోహణం ఘనంగా నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వరపూజ, స్వస్తి వాచనం, అష్టబలి, భస్వముద్ద, పుట్టబంగారం, అంకురార్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి అంకం యాదగిరి, గుర్రం కృష్ణ, ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్ట చంద్రమౌళి, మెరుగు యతీనందం, నక్క రాంచంద్రం, ఆటిపాముల నాగేశ్, పెండెం పాండు, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి, పద్మావతి, శిరీష, సంగెం చంద్రయ్య అర్చకులు దోర్నాల కృష్ణ పంతులు, రుద్ర పాండురంగ శాస్త్రి పాల్గొన్నారు.

సాగు నీరందించాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న జలసాధన సమితి సభ్యులు

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ ప్రాంతంలో సాగు నీరు లేని గ్రామాలకు సాగు నీరందించాలని ప్రొఫెసర్ కట్టా భగవంతరెడ్డి అన్నారు. మండలంలోని ఆంథోళ్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో చౌటుప్పల్ మండలానికి సాగునీరు అందించాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని రైతాంగాన్ని చైతన్య పరిచి చౌటుప్పల్ ప్రాంతంలో సాగునీరు లేని గ్రామాలకు సాగు నీరును అందించడమే ఆంథోళ్ మైసమ్మ జల సాధన సమితి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జల సాధన సమితి నాయకులు బూడిద జగన్‌మోహన్‌రెడ్డి, గోపి, సుధాకర్, కొత్త పర్వతాలు, వెంకట్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, వెల్మ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నూతన విద్యావిధానంతో ముప్పు

భువనగిరి : నూతన జాతీయ విద్యావిధానం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 9,10 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల పోస్టర్ ఆదివారం భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన విద్యా విధానం ద్వారా విద్యావ్యవస్థకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వారినే నియమించడం జరుగుతుందన్నారు. నూతన విద్యా విధానాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బన్ని, పవన్, కరుణ్, ఉదయ్ పాల్గొన్నారు.

పార్టీ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అడ్డగూడూరు : కాంగ్రెస్ పార్టీ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలోనే ఉంటున్న కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ నియమాలకు విరుద్ధంగా తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీకి చెడ్డ పేరు తెస్తున్నారన్నారు. పార్టీ కార్యక్రమాలకు నియమ నిబంధలను ఉల్లిగించిన వారిని పార్టీ నుంచి సస్పెండ్‌చేస్తామన్నారు. మోత్కూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించే నియోజవర్గ కార్యకర్తల సమావేశం, నాయకుల సన్మాన సభకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, విద్యాసాగర్, సోమన్న, చిరంజీవి, సైదులు , శ్రీనివాస్ రెడ్డి, వినోద, ముత్తమ్మ పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

భువనగిరి : పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో ఆదివారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ స ందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాడెంట్ సూర్యానారాయణరెడ్డి , పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, ప్రిన్సిపల్ స్వర్ణలత, ఏట రవికుమార్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలి

బొమ్మలరామారం : ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాగుల బల్‌రామ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గొడుగు చంద్రమౌళి,మామిళ్ల కృష్ణ, ఎలబొయిన రవి శంకర్, రాములు,తాడెం అంజనేయులు, బాల్‌రాజ్, గణేష్, మహేష్ పాల్గొన్నారు.